విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA




హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శనివారం 5 అక్టోబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00

## హైదరాబాద్‌లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్
## దేంతో తయారు చేస్తున్నరో తెలిస్తే వాంతులే..!




**మన వార్త** కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ హైదరాబాద్‌లో భారీ మొత్తంలో దొరికింది. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న గోడౌన్‌పై కమిషనర్ టాస్క్ ఫోర్స్ సౌత్ వెస్ట్ జోన్ బృందం దాడి చేసింది.నిందితుడు ఇమ్రాన్ సలీం కల్తీకి పాల్పడినట్లుగా పోలీసులు గుర్తించారు. 835 కిలోల కల్తీ అల్లం,వెల్లుల్లి పేస్ట్‌ను సీజ్ చేశారు. సిట్రిక్ యాసిడ్, ఐరన్ ప్రెస్ మిషన్, ఎయిర్ గన్ మిషన్, గ్రైండర్ మిషన్, 4,45,385 రూపాయలను విలువ చేసే వస్తువులను సలీం నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ, ఎక్స్పైరీ అయిపోయిన, ఎలాంటి లేబుల్ లేకుండా హీనా బ్రాండ్ పేరుతో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ని కిరాణా స్టోర్స్, రెస్టారెంట్లు, హొటల్స్‌కు నిందితుడు సప్లై చేస్తున్నట్లు పోలీసులు తేల్చారు. హైదరాబాద్ నగరంలో కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ (అక్టోబర్, 2024) బాగోతం వెలుగుచూడటం ఈ నెలలోనే(అక్టోబర్ 24, 2024) రెండోసారి కావడం గమనార్హం.ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్‌లో 12 క్వింటాళ్ల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ని ఎస్‌వోటీ పోలీసులు ఇటీవల పట్టుకున్నారు. నాంపల్లిలోని అగాపురాకు చెందిన మహమ్మద్ అఫ్తాబ్.. రామంతాపూర్ కేసీఆర్ నగర్?లోని బాలకృష్ణ నగర్‌లో ప్లాట్ నంబర్ 5లో పదేండ్లుగా 'న్యూ నేషనల్' అనే పేరుతో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నాడు. కుళ్లిన ఆలుగడ్డలు, అరటి చెట్టు కాండం, టైటానియం కెమికల్, సిట్రిక్ యాసిడ్ (మోనోహైడ్రేట్) కలిపి పేస్టు తయారు చేసి అమ్ముతున్నాడు. ఎస్‌వోటీ పోలీసులు ఇప్పటికే ఇతడిని మూడు సార్లు అదుపులోకి తీసుకున్నారు. సాధారణ కౌన్సెలింగ్ ఇచ్చి పంపిస్తుండడంతో బయటకు వచ్చి మళ్లీ అదే పని చేస్తున్నాడు. ఇప్పుడు నాలుగోసారి పట్టబడటంతో మల్కాజ్?గిరి ఎస్‌వోటీ పోలీసులు అతన్ని అరెస్ట్‌చేశారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న సదరు నిందితుడిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని, పీడీ యాక్ట్ పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


## పోలీస్ శాఖ కీలక నిర్ణయం: బెటాలియన్
## కానిస్టేబుళ్లకు ఊరట




**మన వార్త** రాష్ట్రంలోని బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తోన్న విషయం తెలిసిందే. బెటాలియన్ కానిస్టేబుళ్లను కూలీల కంటే హీనంగా చూస్తున్నారని..ఇతర పోలీసులకు దక్కిన గౌరవం తమ భర్తలకు దక్కడం లేదని నిరసన బాటపట్టారు. రాష్ట్రంలో ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు దిగారు. కానిస్టేబుళ్ల భార్యల ఆందోళనలు ఉధృతం కావడంతో ప్రభుత్వం, పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఈ మేరకు ప్రభుత్వం, పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ కానిస్టేబుళ్లకు గతంలో జారీ చేసిన సెలవుల రద్దు ఆదేశాలు తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు 2024, అక్టోబర్ 25న డీజీపీ జీవో జారీ చేశారు. సెలవుల రద్దు నిర్ణయం తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తిరిగి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. కానిస్టేబుళ్ల సమస్యలపై వారి కుటుంబ సభ్యులతో చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. సెలవుల విషయంలో గత ఆదేశాలను నిలిపివేయడంతో బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట దక్కింది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## సింగరేణి క్వార్టర్ల కూల్చివేతకు రంగం సిద్ధం




గోదావరిఖని పట్టణంలో రోడ్ల విస్తరణకు అడ్డుగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కూల్చివేసేందుకు రంగం సిద్ధమైంది. హనుమాన్‌నగర్, శివాజీనగర్, అశోక్‌నగర్, మెయిన్ చౌరస్తా, తదితర ఏరియాల్లో ఉన్న 81 క్వార్టర్లలో నివాసముంటున్న వారు ఖాళీ చేయాలని ఇప్పటికే నోటీస్‌లు జారీ చేయగా, బుధవారం ఆఫీసర్ల బృందం స్వయంగా వారి ఇండ్లకు వెళ్లి తెలిపారు. రెండు రోజుల్లో సింగరేణి క్వార్టర్లను కూల్చివేసేందుకు మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టింది.


ఒక వరుసలో... మూడు క్వార్టర్ల కూల్చివేత...గోదావరిఖని హనుమాన్? నగర్ గవర్నమెంట్ స్కూల్ నుంచి మెయిన్? చౌరస్తా వరకు, అక్కడి నుంచి శివాజీనగర్? బట్టల బజార్? వరకు ఒక వరసలో మూడు సింగరేణి క్వార్టర్లను మేనేజ్?మెంట్ కూల్చడానికి నిర్ణయం తీసుకుంది. రీగల్? షూమార్ట్ నుంచి వెంకటేశ్వర సైకిల్ స్టోర్ వరకు, అశోక్‌నగర్ మజీద్ ఏరియా నుంచి మున్సిపల్ కాంప్లెక్స్ వరకు ఉన్న సింగరేణి క్వార్టర్లను కూడా కూల్చనున్నారు. ఈ క్వార్టర్లలో ఉన్న కార్మికులందరికీ ఇప్పటికే నోటీసులు అందజేశారు. కోరుకున్న చోట క్వార్టర్ల అప్పగింత...గోదావరిఖని పట్టణంలో కూల్చనున్న 81 క్వార్టర్లలో నివాసముంటున్న వారికి మరో చోట కోరుకున్న క్వార్టర్లను ఇచ్చేందుకు మేనేజ్?మెంట్ సిద్ధమైంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న క్వార్టర్ల లిస్ట్‌ను వారికి అందజేసి కోరుకున్న వాటికి నివాసయోగ్యంగా ఉండేందుకు వీలుగా రిపేర్లు చేసి ఇవ్వనున్నారు. పీనల్ రెంట్ మినహాయింపు. మొత్తంగా గోదావరిఖని పట్టణ సుందరీకరణలో భాగంగా అడ్డుగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కూల్చివేసేందుకు రంగం సిద్దం కావడంతో పట్టణ వాసుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

## అప్పు ఇచ్చిన బిచ్చగాడికి ఐపీ నోటీస్ పంపిన ఘనుడు
## ఖమ్మం జిల్లాలో వింత ఘటన చోటు



**మన వార్త** ఆ డబ్బు తనకిస్తే అధిక వడ్డీ ఇస్తానంటూ ఆశ చూపిన వ్యాపారి.. తీరా ఇప్పుడు ఐపీ పెట్టి ముంచేశాడు..బిచ్చగాడితో పాటు మొత్తం 69 మందిని ఆ వ్యాపారి దోచేశాడు.ఖమ్మం జిల్లాలో వింత ఘటన చోటుచేసుకుంది. బోనకల్ మండల కేంద్రంలో యాచకుడి దగ్గర అప్పు తీసుకున్న ఓ వ్యాపారి ఐపీ పెట్టాడు. ఎన్నో ఏళ్ల నుంచి సాయిబాబా గుడి దగ్గర భార్యతో కలిసి అశోక్ అనే యాచకుడు బిచ్చం ఎత్తుకుంటున్నాడు. అయితే మూడు సంవత్సరాల క్రితం వారు దాచుకున్న 50వేల రూపాయాలను అప్పుగా తీసుకున్నాడు హొటల్ వ్యాపారి నర్సింహారావు. అప్పటి నుంచి వడ్డీ ఇవ్వకపోగా.. మొత్తానికే పంగనామం పెట్టాడు. అప్పు తిరిగి ఇవ్వకుండా మొఖం చాటేశాడు వ్యాపారి నర్సింహారావు. ఇటీవల యాచకుడు అశోక్‌తో పాటు మొత్తం 69 మందికి ఐపీ నోటీసులు పంపాడు. ఖమ్మంలోని సివిల్ కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. మొత్తం ఒక కోటీ 95లక్షల అప్పు తీసుకొని.. 69మందికి ఐపీ నోటీసులు ఇచ్చాడు. నోటీసులు పొందిన వారిలో యాచకుడు గొల్లల అశోక్ కూడా ఉండడంతో స్థానికులంతా విస్తుపోతున్నారు.ఎన్నో ఏళ్లుగా బిచ్చం ఎత్తుకుని.. దాచుకున్న డబ్బును వ్యాపారి నర్సింహారావును నమ్మి ఇస్తే నట్టేట ముంచాడని యాచకుడు అశోక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన బిడ్డ చదువు కోసం దాచుకున్న డబ్బును వ్యాపారికి అప్పుగా ఇచ్చానని.. తనకు న్యాయం చేయాలంటూ వేడుకొంటున్నాడు యాచకుడు అశోక్. బిచ్చగాడినే ముంచేసిన నర్సింహారావు వ్యవహారం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

## మూసీ పునరుజ్జీవం ప్రపంచంలోనే
## అతిపెద్ద స్కామ్: బండి సంజయ్




**మన వార్త** మూసీ పునరుజ్జీవం ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ అని.. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ అల్లుడి కోసమే ఈ డ్రామాలు ఆడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు.మూసీ సర్వ నాశనం కావడానికి కారణం కాంగ్రెస్ పార్టీనే కారణం అన్ని అన్నారు. మూసీపై సీఎం రేవంత్ కే క్లారిటీ లేదని ఎద్దేవా చేశారు. ఇందిరా పార్క్ వద్ద ధర్నా చౌక్ బండి మాట్లాడుతూ 'ఆరు గ్యారెంటీలను డైవర్ట్ చేసేందుకే హైడ్రా, మూసీ అంటూ డ్రామాలు చేస్తున్నారు. కాంగ్రెస్ ఒక డ్రామా కంపెనీ. ఆ పార్టీలో ఎవరికీ వారు సీఎంలు. మూసీపై సీఎం పూటకోమాట మాట్లాడుతున్నారు. సబర్మతి ఖర్చు రూ. 7వేల కోట్లు. నమామి గంగ ఖర్చు రూ. 40వేల కోట్లు అయితే మూసీకి లక్షన్నర కోట్లా?. ఒక్క కిలోమీటర్కు 2వేల కోట్లా?. ఇంతకంటే ఖరీదైన ప్రాజెక్టు.. స్కామ్ ప్రపంచంలో లేదు. దోషులు ప్రజలు కాదు.. అక్రమంగా కూల్చుతున్న ప్రభుత్వమే దోషి. మాకు కేసులు, లాఠీలు కొత్త కాదు. ఎన్ని జైళ్లు కట్టుకుంటావో కట్టుకో రేవంత్.. మేం కొట్లాడేందుకు సిద్ధం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రోడ్లపై తిరగకుండా చేస్తం. సోనియా అల్లుడికి పైసలు కావాలంటే కాంగ్రెస్ నేతలు దోచుకున్న వాటిలో నుంచి ఇవ్వండి... పేదల వద్ద నుంచి లాక్కుంటామంటే ఊరుకోం' అంటూ హెచ్చరించారు.

## యాక్సిడెంట్ బాధితులకు అండగా కేటీఆర్
## తన ఎస్కార్ట్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు



**మన వార్త** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. తన నియోజకవర్గం సిరిసిల్ల నుంచి హైదరాబాద్ కు వస్తున్నారు. మార్గమధ్యంలో సిరిసిల్ల నుంచి 15 కిలోమీటర్ల దూరంలో జిల్లెల్ల వద్ద జరిగిన యాక్సిడెంట్ ను గమనించారు.వెంటనే స్పందించిన కేటీఆర్, డ్రైవర్‌కు చెప్పి కాన్వాయ్‌ని ఆపించారు. ప్రమాదస్థలిని పరిశీలించి, గాయపడిన వ్యక్తులను తన ఎస్కార్ట్ వాహనంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రంగా గాయాలు కావటంతో కేటీఆర్ స్వయంగా అంబులెన్స్‌కు కాల్ చేశారు. స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. వారిని హాస్పిటల్‌ను వేగంగా తరలించే ప్రయత్నం చేశారు. కేటీఆర్ చేసిన పనిని పలువురు ప్రశంసించారు.

## అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో క్యాడిల్స్ తో నిరసన



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 25 మన వార్తా ప్రతినిధి అంతోని :** లోయర్ ట్యాంక్ బండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర జి.ఎచ్.ఎమ్.సి. అధికారులు,రేవంత్ రెడ్డి ప్రభుత్వం,నగర సుందరికారణ పేరుతో అంబేద్కర్ పాదాల వరకు కనిపించకుండా 8 ఫీట్ ల ఎత్తున ప్రహరీ గోడను కట్టడాని వ్యతిరేకిస్తూ,దళితుల ఆత్మగౌరవం గాయపరి చే విధముగా అధికారులను విమర్శిస్తూ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంల ఆధ్వర్యంలో క్యాడిల్స్ తో నిరసన కార్యక్రమం.ఈ కార్యక్రమలో కే.డి. రమేశ్, బాలకృష్ణ, సి.యల్.యాదగిరి, దేవదాస్,నరసింగరావు,అవిలయ్య,ఎన్ సురేష్,డప్పు ఆనంద్,మల్లేష్,పెద్ద మల్లేష్, తదితరులు పాల్గొని ప్రభుత్వనికి వ్యతిరేకంగా సందేశాలు ఇస్తు, నినాదలు చేసారు ,గద్దర్ దళం,జజ్జనక కళా మండలీల సభ్యులు అంబేద్కర్ పై అనేక పాటలు పాడారు. తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షపై 98 మంది కి జీవిత ఖైదు శిక్షహర్షం వ్యక్తం చేసిన సిద్దురావణ్



**జహీరాబాద్, అక్టోబర్ 25 (మన వార్త):** సవర్ణులను దోషులుగా గుర్తిస్తూ వచ్చిన కోర్టు తీర్పు పై బహుజన రాష్ట్ర నాయకులు సిద్దు రావణ్ హర్షం వ్యక్తం చేశారు. కర్ణాటక రాష్ట్రం కుప్పల జిల్లా మరకుంభి గ్రామం లో 10 సంవత్సరాల క్రితం కులవివక్ష కోరలు విప్పి, దళితులపై పలు ఆంక్షలు విధించి నానా అవస్థలకు గురిచేసిందనీ సిద్దురావణ్ తెలిపారు. దళితులను వెలివేస్తు వారి భూములను లాక్కున్నారని, హొటళ్లకు రానివ్వలేదని, క్షవరం చేయలేదని అన్నారు. మనువాద ఛాందస ఆచారాలపై తిరగబడ్డ పీడిత దళితులు కోర్టును ఆశ్రయించారాని, కుల వివక్షపై14 సంవత్సరాలు కొనసాగిన విచారణ, భారత రాజ్యాంగ చట్టాన్ని అమలు చేస్తూ దోషులకు శిక్షలు విదించిందన్నారు. దళితులపై వివక్షను కొనసాగించి, హింసించిన 98 మంది దోషులకు జీవిత ఖైదు శిక్షను విధిస్తూ కుప్పల జిల్లాకోర్టు తీర్పు ఇవ్వడం, భారత రాజ్యాంగ గొప్పతనం అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జహీరాబాద్, అక్టోబర్ 25 (మన వార్త):** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు చిరగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం గురువారం సుమారు 8 గంటల రాత్రి సమయంలో చిరగ్ పల్లి గ్రామ శివారులో ఎక్సైజ్ చెక్ పోస్ట్ సమీపంలో ముంబయి వైపు నుండి హైదరాబాద్ వైపు ఉన్న జాతీయ రహదారి 65 పై ఒక గుర్తు తెలియని వాహనంతో, గుర్తు తెలియని పురుష వ్యక్తి (40) తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడు. అట్టి మతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఫ్రీజర్ బాక్స్ లో భద్రపరచ నైనది. మరణించిన వ్యక్తి కుడి చేతికి కషాయం దారం, నడుముకు కషాయం తువాలు చుట్టి ఉండి, ఎరుపు, కషాయం రంగు గల రెండు షర్ట్ లు ధరించి, నలుపు ప్యాంటు ధరించి యున్నాడు. వ్యక్తి సమాచారం తెలిసిన వారు 8712656766 నంబరుకు సంప్రదించాలని ఎస్ఐ పేర్కొన్నారు.

## అస్వస్థకు గురైనా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు




**జహీరాబాద్, అక్టోబర్ 25 ( మన వార్త):** హాస్టల్ విద్యార్థినీల పై నిర్లక్ష్యం వహించి, విద్యార్థులు అస్వస్థతకు గురి కావడానికి కారకురాలైన హాస్టల్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన రాష్ట్ర నాయకులు సిద్దురావణ్ డిమాండ్ చేశారు. న్యాల్కల్ మండల కేంద్రం లోని కస్తూరి భా ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాల లో 11 మంది విద్యార్థులు శుక్రవారం ఉదయం అశ్వస్థతకు గురై జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. విద్యార్థులు ఊపిరి ఆడక తీవ్ర భయాందోళనలకు గురి అయ్యారు. వెంటనే వైద్యులు స్పందించి చికిత్స అందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. విషయం తెలుసుకున్న సిద్దు రావణ్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను కలిసి, విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం అందుకున్న విద్యార్థుల్లో 8 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, మిగతా ముగ్గురు కొంత సమయంలో కోలుకుంటారని వైద్యులు సూచించారు. హాస్టల్ అధికారి అక్కడ లేకపోవడంతో, సిద్దు రావణ్ అధికారికి ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారి నిర్లక్ష్యాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## వేములవాడ నాంపల్లి శాంతినగర్ లో 40 నుంచి 50 కోతులు

## అనుమానాస్పద స్థితిలో మృత్యువాత..



**వేములవాడ, అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి శాంతినగర్ లో సుమారు 40 నుంచి 50 వరకు కోతుల వరకు అనుమానస్పద స్థితిలో మృతి చెంది ఉన్నాయి.అయితే మృతి చెందిన కోతులను ఒకే దగ్గర కుప్పలుగా వేసి ఉండటంతో కోతులను ఎవరైనా చంపి వేశారా.లేక ఏదైనా క్రిమిసంహారక మందు తిని అవ్వి మృతి చెందయా అనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉపాధిహామీ పనులను వేగవంతం చేయండి



**-ఎక్కువ నిధులు రాబట్టేలా చూడండి**
**-తండాల్లో జీపీ బిల్డింగులు కట్టండి**
**-వైకుంఠధామాన్ని కూల్చేసిన వారిపై కేసు పెట్టండి**
**-అధికారులకు అనిరుధ్ రెడ్డి దిశానిర్దేశం**

**జడ్చర్ల, అక్టోబర్ 25:** నియోజకవర్గంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలోనూ ప్రజలకు పనులు కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెటీరియల్ కాంపొనెంట్ కలిపి చేసే పనుల్లో భాగంగా తండాల్లో గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి, సీసీ రోడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గతంలో ఉపాధి కూలీలకు ప్రతి వారం కూలీ డబ్బులు వారి బ్యాంకు అకౌంట్లలో పడేవని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధిహామీ నిధులను ఇతర పథకాలకు అక్రమంగా మళ్లించడంతో ఉపాధిహామీలో పని చేసిన కూలీలకు కూలీ డబ్బులు రావడానికి నాలుగైదు నెలల సమయం పట్టేదని, దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులపై విముఖత చూపే పరిస్థితి ఏర్పడిందని అనిరుధ్ రెడ్డి విమర్శించారు. దీనివల్ల ఉపాధి పనులకు కేటాయింపులు కూడా తగ్గిపోయాయన్నారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూలీ మొత్తాలను సాధ్యమైన త్వరగా చెల్లిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయపనులు జరుగుతుండగా వేసవి కాలంలో ఎక్కువ మంది కూలీలు ఈ పథకంలో పాల్గొని పనులు చేసుకొనేలా వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కాగా బాలానగర్ లో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రైవేటు వ్యక్తులు కూల్చేసారని అధికారిక ఫోర్ మెన్ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినా ఈ విషయంగా వారిపై కేసు నమోదు చేసి చర్యలు ఎందుకు తీసుకోలేదని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయంగా పోలీసులకు ఫిర్యాదు చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొనేలా చూడాలని బాలానగర్ ఎంపీడీఓను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గం లోని ఆరు మండలాల ఎంపీడీఓలు, ఉపాధిహామీ ఏపీఓలు, టీఏలు, ఇసిలు పాల్గొన్నారు.

## రామకోటి రామరాజును సన్మానించిన వాసవి క్లబ్




**గజ్వేల్ అక్టోబర్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)** అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా కళా రంగంలో 30 సంవత్సరాలనుండి వేలాది రకాలుగా వేలాది చిత్రాలను చిత్రించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు ను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు కళ అద్భుతం అన్నారు. చిత్రాన్ని చిత్రించి ఒక మంచి సందేశం ఇవ్వడం అయన గొప్పతనం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు జగ్గయ్య గారికి శేఖర్, గంగిశెట్టి వెంకటేష్, గంగ రమేష్, సిరిపురం సత్యనారాయణ, తెరల రాజు, సిద్ది రామచంద్రం, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, బుస్సా నితిష్, మల్యాల వెంకటేష్, బెజగామ రాము, గార్గు దీపక్, గంగిశెట్టి భాస్కర్, గంప సాయికుమార్, గుడాల కిరణ్, ఎర్రం విక్రాంత్, సమన్వి తదితరులు పాల్గొన్నారు.

## పి.ఈ.టి జ్యోతి డిప్యూటేషన్ ను రద్దు చేయండి



**-ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ రాథోడ్**

**అక్టోబర్ 25 మనవార్త ప్రతినిధి** అమనగల్లు ఎం.ఈ.ఓ పాండు కు వినతిపత్రం అందజేత .రంగారెడ్డి జిల్లా అమనగల్లు పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న జ్యోతి ని డిప్యుటేషన్ పై అబ్దుల్లాపూర్ మెట్ మండలం తాటి అన్నారం పాఠశాలలో పీఈటి గా విధులు నిర్వహిస్తున్న జ్యోతి టీచర్ ను వెంటనే అమనగల్లు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు రప్పించాలని కోరుతూ శుక్రవారం మండల విద్యాశాఖాధికారి పాండుకి లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విజయ్ రాథోడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ అమనగల్లు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పిఈటి జ్యోతి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు జిల్లా విద్యాశాఖాధికారి రంగారెడ్డి నుండి డిప్యుటేషన్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందని. ఇక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాదాపు 270 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నరు పీఈటి టీచర్ డిప్యుటేషన్ పై వెళ్ళడం ద్వారా గిరిజన బడుగు బాలహీన వర్గాల పేద విద్యార్థులు క్రీడలకు మరియు కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో జరిగే కార్యక్రమలకు విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతారని తెలిపారు.పీఈటి జ్యోతి టీచర్ అక్రమ డిప్యుటేషన్ ను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఇష్టమొచ్చినట్టుగా డిప్యుటేషన్ పై వెళ్తే పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. డిప్యుటేషన్ల విధానంను స్వస్తి పలికి జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆ వినతిపత్రంలో విజయరాథోడ్ కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శ్రీను నాయక్.రాజ్ కుమార్.కిషన్ నాయల్.భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు రాష్ట్రప్రధాన కార్యదర్శిగా మంద రంజిత్ కుమార్ నియామకం



**-:నియామక పత్రాన్ని అందజేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జీ. చెన్నయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 25 ( మన వార్తా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మంద రంజిత్ కుమార్ ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జీ. చెన్నయ్య ప్రకటించారు. శుక్రవారం నాడు హైదరాబాద్ లోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. బద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలురుపాడు మండల కేంద్రానికి చెందిన మంద రంజిత్ కుమార్ తెలంగాణ మలిదశ ఉద్యమంతో పాటు జేఎస్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా విద్యా రంగ సమస్యలపై, సామాజిక ఉద్యమంలో ముందుండి పోరాటం చేస్తూ, దళిత హక్కులకై పోరాటం చేస్తున్న మంద రంజిత్ కుమార్ నీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేశామని పత్రిక ప్రకటన ద్వారా జాతీయ అధ్యక్షులు జీ. చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జీ. చెన్నయ్య,తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. బూరుగు వెంకటేశ్వర్లు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాల మహానాడు సవాలు చేసిందని, రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు మాలలకు వ్యతిరేకంగా ఉందని తీర్పును రివ్యూ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో ఎస్సీ వర్గికరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరచాలనీ అలాగే మాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి భవిష్యత్తులో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## 21వ అఖిల భారత పశు గణన పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..



**-25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహణ...**

**వేములవాడ, అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు)** 21 వ అఖిల భారత పశు గణన , తెలంగాణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ 21 వ అఖిల భారత పశు గణన ,తెలంగాణ గోడ పత్రిక ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.21వ అఖిల భారత పశు గణన 25 అక్టోబర్ 2024 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు నిర్వహించబడుతుందనీ, పశు గణన డిజిటల్ ప్లాట్‌ఫారమ్ (భారత్ పశు దాన్ పోర్టల్ )లో పశు గణన జరుగుతుందనీ అధికారులు వివరించారు.ఎన్యూమరేటర్ల పనిని మండల స్థాయిలో సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారని , దీని కోసం ఆ మండలానికి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లకు బాధ్యతలు అప్పగిస్తున్నమన్నారు . జిల్లా స్థాయిలో జిల్లా నోడెల్ అధికారి పర్యవేక్షిస్తారన్నారు. పశు గణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు మరియు మరిన్నింటితో సహా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పశువులు, కోళ్ల సంఖ్యను గణన లెక్కిస్తుందన్నారు.ఇది పశువుల వయస్సు, లింగం మరియు జాతికి సంబంధించిన డేటాను కూడా సేకరిస్తుందన్నారు . ఈ కార్యక్రమలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి , ఈ.డి.ఎస్సి కార్పొరేషన్ స్వప్న , పశు వైద్య అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ వద్ద బిజెపి మహాధర్నా..



**మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి అంతోని :** పేదల ఇండ్ల కూల్చివేతను అడ్డుకుంటాం ప్రజల ఆస్తులను పరిరక్షిస్తాం మూసి బాధితుల కోసం బిజెపి మహాధర్నా మూసి హైడ్రా పై ఇంద్ర పార్క్ వద్ద జరిగిన మహాధర్నాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఇతర ఎంపీలు ఎమ్మెల్యేలు రాష్ట్ర జిల్లా డివిజన్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అల్వాల్ సర్కిల్ నుండి చింతల మాణిక్ రెడ్డి. అర్బన్ జిల్లా కార్యదర్శి, ఎస్ మల్లారెడ్డి, ఊర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ బీజేవైఎం అధ్యక్షుడు భాను ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కార్తీక్,రవి కిరణ్,మైపాల్ రెడ్డి,గోపి,వినయ్, తదితరులు పాల్గొన్నారు

## రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం పరిగి ఎమ్మెల్యే



**–టి రామ్మోహన్ రెడ్డి యెన్నం శ్రీనివాస్ రెడ్డి**
**గండీడ్.అక్టోబర్ 25.(మన వార్త ప్రతినిధి ):**
రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లోని కొమిరెడ్డి పల్లి నుంచి హన్వాడ మండలం లోని షేక్ పల్లి వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయల తో బిటి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రహదారులు ఏర్పాటు చేయుటకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలను అందిస్తూ, వారి అభివృద్ధికి పాటుపడుతున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముండా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారే పల్లి సురేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ, హన్వాడ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బొట్టు శ్రీను, యండి ఖలీం, పంచాయితీ రాజ్ డిఇ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతాం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలంగాణ సమాజంలో నానాటికి విద్యార్థుల భవిష్యత్తు ఎంత చదివినా వృధాగా మారుతోందని, అందుకే వారికి ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని విధాల ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ ) శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఉన్నత విద్యలు చదివినా వారి భవిష్యత్తు అంధకారంగా మారుతుండడం దీనిపట్ల ప్రభుత్వం స్పందిస్తూ అడ్వాన్స్ టెక్నాలజీని వారికి అందించి భవిష్యత్తును బాగు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని చైర్మన్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకటి శ్రీహరి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, ఒబేదుల్లా కోత్వాల్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## హ మాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి,జిల్లా సిఐటియు డిమాండ్..



**వేములవాడ, అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం తడగొండ గ్రామంలో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశం సందర్భంగా గత కొన్ని సంవత్సరాల నుంచి హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అలాగే 50 సంవత్సరాలు పైబడిన కార్మికులకు 5000 రూపాయలు పెన్షన్ అందించాలని, అలాగే హమాలి కార్మికులకు ఆరోగ్య భద్రత హెల్త్ కార్డులను అందించాలని, హ మాలి కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా చూసి వారికి స్కాలర్షిప్ లు అందించాలని, మరియు ఇల్లు లేని పేదలు చాలామంది హమాలి కార్మికులలో ఉన్న సందర్భంలో వారిని గుర్తించి డబుల్ బెడ్ రూమ్ కట్టించాలని, వారికి ఏదైనా సంఘటన జరిగినప్పుడు 5 లక్షలకు మించకుండా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో గత ప్రభుత్వంలో కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ, ఆ ప్రభుత్వం పూర్తిగా కార్మికుల విషయంలో విఫలమైన సందర్భంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా కార్మికుల బతుకులు మారుస్తదని చెప్పి కోటి ఆశలతో ఎదురుచూసినా కూడా నిరాశ నిస్పృహ ఎదురైతే తప్ప మరి ప్రభుత్వం వచ్చి దాదాపు పది నెలల నుంచి అవుతున్నా కూడా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హ మాలి కార్మికుల విషయంలో మెతక వైఖరి ఆలంబిస్తున్న సందర్భంలో ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అమాలి కార్మికులను గుర్తించి వారి డిమాండ్ల సాధనకై చర్యలు తీసుకొని నెరవేర్చాలని ఈ సందర్భంగా జిల్లా సిఐటియు పక్షాన ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురీజల శ్రీధర్, తడగొండ గ్రామ హ మాలి సంఘం అధ్యక్షులు , కోరే మల్లయ్య, మరియు కార్మికులు, రవీందర్ , సిహెచ్ రాజశేఖర్, సిహెచ్ పరశురాములు, గజ్జె పీరయ్య, తోట మహేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గడిచిన సంవత్సర కాలంలో 61 కేసులలో నిందితులుగా ఉన్న వారికి జైలు శిక్షలు



**–నేరం చేస్తే శిక్ష తప్పదు,శిక్షల పెంపుతోనే సమాజంలో మార్పు...**
**–నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పీ.పీ లకు కోర్టు కానిస్టేబుళ్లకు అభినందన...**
**వేములవాడ, అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,కోర్ట్ కానిస్టేబులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి గడిచిన సంవత్సర కాలంలో 61 కేసుల్లో నేరస్తులకు శిక్షలు,మూడు కేసులలో జీవిత ఖైదు పడే విధంగా కృషి చేసిన పీపీ లను,కోర్టు కానిస్టేబుల్ లను అభినందించి ప్రసంశ పత్రాలు అందించిన జిల్లా ఎస్పీ..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులకు శిక్షపడుటలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని , న్యాయాధికారులు,పోలీస్ అధికారులు సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా బాధ్యతగా కృషి చేయాలని సూచించారు.వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణ, కోర్టులో వచ్చే ట్రయల్, క్రైమ్ డీటెయిల్ ఫారం, ఛార్జ్ షీట్ లలో దొర్లే పొరపాట్లను సరిచేస్తూ సదరు పోలీస్ అధికారులకు సూచన చేయడం, పోలీసు అధికారులు సాక్షులను సరైన పద్ధతిలో ప్రొడ్యూస్ చేయు పద్ధతి, మొదలైన అనేక అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకుంటూ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేయాలని శిక్షల శాతం పెరిగేలా పనిచేసే అధికారులకు,సిబ్బందికి రివార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. గడిచిన సంవత్సర కాలంలో 61 కి పైగా కేసుల్లో నెరస్థులుగా ఉన్న వారికి జైలు శిక్షలు ,మూడు కేసులలో జీవిత ఖైదు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు. వేములవాడ,మరియు అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు కానిస్టేబుళ్లను అభినందించి ప్రసంశ పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ,సి.ఐ లు కృష్ణ, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ సి.ఐ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ శ్రీనివాస్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్ కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైతు పరిశ్రమ బిల్లును ఏర్పాటు చేయాలి



**–రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడాలి**
**–ఉమ్మడి పాలమూరు రైతు ఐక్యమత్య సంఘం ఆధ్వర్యంలో డిమాండ్**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఉమ్మడి పాలమూరు రైతు ఐకమత్య సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రెస్ మీట్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అప్పు తగ్గిస్తూ సాధించాలంటే ఒకటే మార్గం రైతు పరిశ్రమల బిల్లు ఈ బిల్లు రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతుంది కావున వచ్చే బడ్జెట్లో రైతు పరిశ్రమ బిల్లు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం కోరుతున్నది. ప్రజలు రైతులు ఆర్థిక సమస్యలలో సతమతమవుతున్నారు కాబట్టి ఇక మనకు ఆర్థిక స్వతంత్రం రావాలి అందుకు రైతు పరిశ్రమల బిల్లు మాత్రమే రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను రైతులను ఆర్థికంగా చేయగలరు కావున మాపై దయవుంచి ప్రభుత్వం ఈ బిల్లు వచ్చే బడ్జెట్లో పెట్టగలరని రైతు సంఘం తరఫున కోరుచున్నాము. ఇప్పటికీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతుబంధు వేయలేదు, రైతు రుణమాఫీ చేయలేదు2కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండురంగ ఉమ్మడి జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్స్ సత్యనారాయణ సాగర్ కృష్ణారెడ్డి బాలరాజు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పెండింగ్ ఉన్నస్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి..




**మేడ్చల్ మల్కాజ్గిరి అక్టోబర్ 25 మనవార్త ప్రతినిధి అంతోని** : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8,300 కోట్ల రూపాయలు ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు.మేడ్చల్ మండలంలో ఏంఆర్ఓ ఆఫీస్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ,ధర్నా నిర్వహించడం జరిగింది.. ధర్నా అనంతరం మేడ్చల్ డిప్యూటీ ఎమ్మార్వో సునీల్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి పెండింగ్లో ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ 8,300 పైగా పెండింగ్ లో ఉన్నాయి. వాటిని విడుదల చేయక పోవడం వల్ల వారి సర్టిఫికేట్ కోసం ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు డబ్బులు కట్టి వారే తమ సర్టిఫికెట్స్ తీసుకుని వస్తున్నారు. పై చదువులకు వెళ్ళలేని పరిస్థితి ఉంది. కావున తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని మిమ్మల్ని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి మొదలు పెడితే ఎమ్మెల్యే దాకా జీతాలు మాత్రం ఆగట్లేదు విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ మాత్రం ఆరు సంవత్సరాలు గడిచిన రావట్లేదు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వం అని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేస్తా అని చెప్పి హామీలు ఇచ్చి విద్యార్థులను మోసం చేసే దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.విద్యార్థుల కష్టాలు అర్థం చేసుకొని ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థినీ విద్యార్థులకు రోడ్లపై తీసుకొచ్చి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## రామకోటి రామరాజు కళాకారున్ని సన్మానించిన వివిధ సంఘాలు



**-అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంలో ఘన సన్మానం**

**-30 సంవత్సరాలనుండి వేలాది రకాలుగా వేలాది చిత్రాలను చిత్రించిన రామకోటి రామరాజు**

**-కృషి, పట్టుదల ఉంటె సాధించనిది ఏది లేదని నిరూపించాడు**

**గజ్వేల్ అక్టోబర్ 25(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా గత 30 సంవత్సరాలనుండి అనేక రకాల చిత్రాలను చిత్రిస్తున్న ప్రముఖ కళాకారుడు రామకోటి రామరాజును శుక్రవారం నాడు మహాలక్ష్మి వెంచర్లో కిరణం అసోసియేషన్, లయన్స్ క్లబ్ అసోసియేషన్, ఆర్యవైశ్య అసోసియేషన్, ఐవిఎఫ్ అసోసియేషన్, స్టీల్ సిమెంట్ అసోసియేషన్, సంఘాలు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈరోజు సందర్బంగా మాట్లాడుతూ 30 సంవత్సరాలనుండి పండుగ, పర్వదినాలలో, దేశ నాయకుల జయంతి, వర్ధంతి చిత్రాలను, మరియు భగవంతుని చిత్రాలను వేలాది చిత్రాలను వేలాది రకాలుగా చిత్రించిన ఘనత రామకోటి రామరాజు కళాకారునికే సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంగునూరి సత్యనారాయణ, సిద్ధి బిక్షపతి, మల్లేశం గౌడ్, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి శ్రీనివాస్, జగ్గయ్యగారి శ్రీనివాస్, మర్యాల శ్రీనివాస్, అత్తెల్లి కిషన్, దూబకుంట ప్రభాకర్, నంగునూరి వెంకటేశం, కైలాస ప్రశాంత్, అయిత సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, దొంతుల సత్యనారాయణ, అమర నాగేందర్, అత్తెల్లి రవి, అత్తెల్లి నాగేందర్, మర్యాల భద్రప్ప, యెనిశెట్టి మురళి, చందా వికాస్.

## 20 లక్షలు విలువ చేసే 105 ఫోన్ లను రికవరీ చేసి పోలీస్ రికార్డు




**అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఫోన్లు పోగొట్టుకున్న వారి యొక్క ఫోన్లను రికవరీ చేయించి బాధితులకు ఇచ్చిన జిల్లా ఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ చే ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది, దీనిలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు పోగొట్టుకున్న 105 ఫోన్లను సుమారు వాటి విలువ 20 లక్షలు ఉంటుంది. ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు ఇవ్వడం జరిగింది. ఈ ఫోన్లను స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి రికవరీ చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ స్పెషల్ టీం ఎడిడిఎల్ఎస్పీసిహెచ్. రామేశ్వర్ ఆధ్వర్యంలో నడిచిందని దీనిలో ముఖ్యపాత్ర ఐటి కోర్ టీం విక్రమ్ మరియు పోలీస్ స్టేషన్ ల నుంచి ఇతర సిబ్బంది ఉన్నారని జిల్లా ఎస్పీ తెలిపి స్పెషల్ టీం లో ఉన్న వారిని ప్రశంసించడం జరిగింది ,ఇక ముందు మంచిగా పని చేసి మిగిలి ఉన్న మొబైల్స్ అన్ని రికవరీ చేయాల్సిందిగా తెలిపారు,ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడిఎల్ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, ఎస్.పి. సి సి బాలరాజు తో పాటు ఇతరత్రా పోలీస్ స్టేషన్ల నుంచి నజీర్. చిరంజీవి పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కారు మోటార్ సైకిల్ ఢీ: మెడికల్ రిప్రెజెంటివ్ కు గాయాలు



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు చౌరస్తా బైపాస్ వద్ద నేటి మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డును దాటుతున్న ద్విచక్ర వాహనదారుడిని ఒక ఇన్నోవా వాహనం అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం ఇన్నోవా వాహనం చాలా వేగంగా ఉందని తెలుస్తోంది. క్షతగాత్రుడిని వెంటనే స్థానికులు పక్కనే ఉన్న ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు మెడికల్ రిప్రజెంటేటివ్ అని.కారు నారాయణపేటకు చెందిన డాక్టర్ రంజిత్ కుమార్ ది అని తెలుస్తోంది.

## ఎస్పీ గారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**గంభీరావుపేట అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి**


పత్రిక ప్రకటన తేదీ: 25-10-2024గంభిరవుపేట్ మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా రేపు అనగా తేదీ 26-10-2024 రోజున ఉదయం 9.00 గంటలకు సిరిసిల్లలోని పద్మనాయక కళ్యాణ మండపంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఉ న్నందున గంభీరావుపేట్ ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ఇట్టి మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

## కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి



**గండీడ్ . అక్టోబర్ 25.( మన వార్త ప్రతినిధి )** :కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో గ్రామాలను అభివృద్ధి చేస్తామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కొమిరెడ్డిపల్లి గ్రామం నుండి షేక్ పల్లి గ్రామం వరకు 3 కోట్ల 45 లక్షల రూపాయలతో బిటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మత్స్య సహకార సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 100% సబ్సిడీతో చేప పిల్లల పంపిణీ చేస్తుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అయితదని అన్నారు. త్వరలోనే రైతులకి ఎకరాకి 7,500 రైతు భరోసాని అందజేస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఎన్నికలలో ప్రకటించిన 6 గ్యారంటీలను అన్నింటిని త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,పీసీసీ సభ్యులు నరసింహారావు,పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ఎమ్.నారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచు ప్రభాకర్ రెడ్డి,వెన్నచేడ్ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు బోయిని గోపాల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ కొట్య నాయక్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యా నాయక్ నాయకులు ఆశి రెడ్డి,మోహన్ నాయక్,పులిందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,భగవంత రెడ్డి,గుండాల చెన్నయ్య,సాలార్ నగర్ ప్రాజెక్టు చైర్మన్ కయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన



**-ఉపాధి అవకాశాలు పెంచడమే ప్రధాన ఉద్దేశం..**

**-భవిష్యత్తు తరాలకు భరోసా కల్పించి, వారి జీవితాలకు మెరుగైన జీవనోపాధి కల్పించడం..**

**-అడ్వాన్స్ టెక్నాలజీ తో నూతనంగా 6 కోర్సులు ప్రారంభం...**

**మహబూబ్ నగర్. అక్టోబర్ 25. (మన వార్త ప్రతినిధి) :**

మహబూబ్ నగర్ జిల్లా కు ఒక సువర్ణ అధ్యాయం ప్రారంభమైంది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, పిల్లల మర్రి రోడ్ లో ?9.48 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత బాలుర మరియు బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటిసి భవనాలకు ఈరోజు గౌర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి చేతులమీదుగా శంకుస్థాపన చేయడం చాలా శుభసూచకం, సంతోషదాయకం అని ఆయన చెప్పారు. టిఐ ఎటిసి సెంటర్ ఒక్కటే కాదు మనం అడిగిన వెంటనే పెద్దపల్లిలో ఒక టాస్క్ సెంటర్ మంజూరు చేయించారు, సెకండ్ టాస్క్ సెంటరు అయితే స్కిల్ డెవలప్మెంట్ కి ఇక్కడ మహబూబ్ నగర్ లో వాళ్ళు గతంలో మంజూరు చేయించడం జరిగిందని, కాబట్టి మనందరికీ కూడా విద్యార్థులకు ముఖ్యంగా ఐటిఐ చేసే విద్యార్థిని విద్యార్థులకు మంచి రోజులు రాబోతున్నాయి అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, ఎస్టీ సెల్ లింగం నాయక్, కౌన్సిలర్లు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, జిల్లా అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్మాల గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాం ప్రారంభం



**గంభీరావుపేట అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి**

ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పురం రాజేశ్వర్ రావు సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్వీర్ ఆధ్వర్యంలో నర్మాల గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్మించిన కొనుగోలు సెంటర్లకు అమ్ముకొని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పిస్తోంది సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దళారులకు అమ్మవద్దని రైతులకు విన్నవించారు, ఒక బస్తా తూకం 40 కిలోల 600 గ్రాములు తూకం వేయడం జరుగుతుంది అని వారన్నారు, అవినీతికి ఎవరైనా పాల్పడి రైతులను తూకం విషయంలో కానీ మరి ఇతరత్రా విశాలలో మోసాలు జరిగినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారిని హెచ్చరించడం జరిగింది, రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో కూడిన వసతులను ఏర్పాటు విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తామని రైతులకు భరోసా కల్పించారు, రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వడ్లను ప్రతి గింజలు కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు, ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమురిశెట్టి విజయ తిరుపతి శాలువాతో సన్మానం చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు భూక్య విటల్ కొత్తపెల్లి బాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు ఉపాధ్యక్షులు రాగుల మహేందర్ జిల్లా నాయకులు తిరుపతి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి) శంకర్, సీనియర్ నాయకులు రాజబోయిన లచ్చయ్య చింతల రవెందర్ కూడెల్లి లక్ష్మణ్ గోపాల్ మల్లయ్య చంద్రం లింగం నాగయ్య సత్యం రాజు బాలకిషన్ దేవరాజు నరసయ్య మహేష్ రాజశేఖర్ కిషన్ స్వామి బుచ్చయ్య రాములు బాలయ్య, మరియు పార్టీ నాయకులు రైతులు హమాలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్మాల గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాం ప్రారంభం




**గంభీరావుపేట అక్టోబర్ 25 మన వార్త ప్రతినిధి**

ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పురం రాజేశ్వర్ రావు సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్వీర్ ఆధ్వర్యంలో నర్మాల గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్మించిన కొనుగోలు సెంటర్లకు అమ్ముకొని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు, రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యానికి సరైన మద్దతు ధర కల్పిస్తోంది సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దళారులకు అమ్మవద్దని రైతులకు విన్నవించారు, ఒక బస్తా తూకం 40 కిలోల 600 గ్రాములు తూకం వేయడం జరుగుతుంది అని వారన్నారు, అవినీతికి ఎవరైనా పాల్పడి రైతులను తూకం విషయంలో కానీ మరి ఇతరత్రా విశాలలో మోసాలు జరిగినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారిని హెచ్చరించడం జరిగింది,రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో కూడిన వసతులను ఏర్పాటు విషయాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తామని రైతులకు భరోసా కల్పించారు, రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన వడ్లను ప్రతి గింజలు కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు, ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులు నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమురిశెట్టి విజయ తిరుపతి శాలువాతో సన్మానం చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్లు గెరుగంటి రాజనర్సు భూక్య విటల్ కొత్తపెల్లి బాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు ఉపాధ్యక్షులు రాగుల మహేందర్ జిల్లా నాయకులు తిరుపతి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ (గౌరి) శంకర్, సీనియర్ నాయకులు రాజబోయిన లచ్చయ్య చింతల రవెందర్ కూడెల్లి లక్ష్మణ్ గోపాల్ మల్లయ్య చంద్రం లింగం నాగయ్య సత్యం రాజు బాలకిషన్ దేవరాజు నరసయ్య మహేష్ రాజశేఖర్ కిషన్ స్వామి బుచ్చయ్య రాములు బాలయ్య, మరియు పార్టీ నాయకులు రైతులు హమాలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హత్యాచారానికి గురైన పాప కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ



**దుండిగల్ అక్టోబర్ 25 ( మన వార్త ప్రతినిధి రాజు)**

గత నాలుగు రోజుల కిందట బౌరంపేట్ వాసులు నాగరాజు దంపతుల 4 సంవత్సరాల కుమార్తె మీద అత్యాచారం గురవడం చాలా బాధాకరం. ఈ సంఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రాగా ఈ రోజు రెయిన్బో హాస్పిటల్ చేరుకొని పాప కుటుంబాన్ని పరామర్శించి వాళ్లకు మనో ధైర్యం కల్పించి అన్ని విధాలుగా అదుకుంటానని తెలిపారు. అదేవిధంగా నిందితుడికి కఠినంగా శిక్ష పడేల చేస్తానని తెలియజేసారు . ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి,125 డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, మధుసూదన్ రెడ్డి , శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు , రహీం, కలీం, అజయ్, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా మరియు తదితరులు పాల్గొన్నారు .

## తెలంగాణ ఉద్యమ కమిటీ ఎన్నిక

**కమలాపూర్ అక్టోబర్ 25 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్ )**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం సంపత్ ని తెలంగాణ ఉద్యమ కమిటీ మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మరియు జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి తెలిపారు తెలంగాణ స్వరాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేసి జేఏసీ నాయకునిగా ఉండి చురుకైన పాత్ర పోషించిన సంపత్ మండల అధ్యక్షునిగా ఎన్నిక అవ్వడంతో పలువురు హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమం లో మౌటం సంపత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయం లో అలుపెరుగనిపోరాటం చేస్తూ మండల కేంద్రంలో ఉద్యమం కోసం కలిసి వచ్చే ప్రతిఒక్కరిని కలుపుకుని ప్రత్యేక రాష్ట్రమే ధ్యేయంగ అహర్నిశలు కష్టపడి పనిచేసినందుకు ఆనాటి ఉద్యమ గుర్తులను గుర్తించి నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి మరియు మండలానికి చెందిన రాష్ట్ర కో కన్వీనర్ మోకిడ ప్రసాద్ కి మరియు నా సహచర ఉద్యమకారులకు చేదోడు వాదోడుగా ఉంటానని ఈ గవర్నమెంట్ ఆరు గ్యారెంటీల్లో ఒక గ్యారెంటీ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చే దాకా ఉద్యమిస్తానని ప్రతి ఉద్యమ కారున్ని కలుపుకొని సరికొత్త ఉద్యమం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు

# చటాన్ పల్లి బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి



**–వెంటనే స్పందించి రైల్వే రైల్వే జీఎంను అదేశించిన కిషన్ రెడ్డి**

**–బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44కు వెళ్ళడానికి రైల్వే గేట్ దగ్గర అదనంగా మరొక ఫ్లై ఓవర్ ను మంజూరు చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి విన్నవించారు. సికింద్రాబాద్ రైల్వే నిలయంలో జరిగిన సమావేశంలో శ్రీ వర్ధన్ రెడ్డి లేఖను అందజేశారు. కిషన్ రెడ్డి వెంటనే స్పందించి రైల్వే జిఎంను అదేశించారనీ వీడియోకు తెలిపారు. ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. చటాన్ పల్లి బ్రిడ్జి పనులను ఆపడంతో ప్రజలు ఎన్నో రోజులుగా నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. త్వరగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44 కు వెళ్ళడానికి అదనంగా ఫ్లై ఓవర్ ను ప్రారంభించాలని అన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే వారు వెంటనే స్పందించి రైల్వే జిఎంకు అదేశించారనీ పేర్కొన్నారు. ఈ సందర్బంగా బ్రిడ్జి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అనుమతులను ఇస్తే వెంటనే నూతన ఫ్లై ఓవర్ పనులను ప్రారంభిస్తామని రైల్వే అధికారి అన్నారని శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు..


# పాఠశాలకు గ్యాస్ సిలిండర్ అందచేత..



**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):**

పాఠశాలలో వంట చేస్తున్న కార్మికులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంట గ్యాస్ సిలిండర్ ను అందించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి జిల్లా అధికారుల సూచన మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులకు సిలిండర్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు విద్యార్థులు మధ్యాహ్నం భోజనం వేళలో ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి జాతరకు పక్కా ఏర్పాట్లు



ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలను ఈ నెల 31 నుంచి నవంబర్ 18 వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉద్దాల రోజున సుమారు 3 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## ఎటువంటి అనుమతి లేని వెంచర్ పట్టించుకోని అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 24 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రికొత్తగూడెం . జిల్లాసుజాతనగర్. మండలంగొల్లగూడెం గ్రామంలో సింగభూపాలెం ప్రాజెక్టు క్రింద ఉన్న ఎర్రగుంట చెరువు దగ్గర్లో ఉన్న రెండున్నర ఎకరాల్లో సర్వే 1470నెంబర్ గల భూమిని అనుమతి లేకుండా వెంచర్ పర్మిషన్ లేకుండా ప్లాట్లు అమ్మకాలు చేస్తున్నారుఅంతా నా ఇష్టం అన్నట్టుగా కాలవలు నాళాలు పూడ్చి అమ్మకాలు చేస్తున్నారుడిటిసిపి ఎల్ఆర్ఎస్ జి పి పర్మిషన్ కన్వర్షన్ లేకుండా దొంగ దారిలో అమ్మకాలు ఇక్కడ అలుగు ఉన్న కాలువను పూడ్చడం వల్ల కింద రైతులకు ఇబ్బందికరంగా మారింది ఇప్పటికైనా అధికారులు పట్టించుకోవాలని ప్రజలు రైతులు కోరుకుంటున్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు లేనియెడల మేము జిల్లా కలెక్టర్ వినత పత్రం అందజేస్తామని అక్కడ ఉన్న ప్రజలు రైతులు డిమాండ్ చేశారు..

# మహబూబ్ నగర్ పట్టణం డైట్ కళాశాల ప్రాంగణం



**–టాస్క్ సెంటర్ కోసం స్థల పరిశీలన చేసిన ఐటి మంత్రి మరియు ఎమ్మెల్యే**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న టాస్క్ సెంటర్ కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ప్రాంగణం లో స్థల పరిశీలన చేశారు. వీరితో పాటు గా దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే శ్రీ వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టి పిసిసి ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మండల ప్రజలు సంతోషంగా ఉండాలి



**– వాహెద్ నగర్ దర్గా షరీఫ్ దర్శనంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**

**శాయంపేట అక్టోబరు 25 (మన వార్త ప్రతినిధి)** శాయంపేట మండల ప్రజలు సంతోషంగా ఉండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని గోవిందాపూర్ శివారులో వాహెబ్ నగర్ దర్గా షరీఫ్ ను పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారాపెల్లి రవీందర్ తో కలసి దర్శించుకున్నారు. జెండా పండుగలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు మారపల్లి కట్టయ్య,నిమ్మల రమేష్ బిక్షపతి విష్ణు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మురళి థియేటర్లో లగ్గం సినిమా సంబరాలు..




**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ లో శుక్రవారం లగ్గం సినిమా విడుదల సందర్భంగా చిత్రం దర్శకుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన చెప్యాల రమేష్ రచయిత, దర్శకునిగా నిర్మించిన లగ్గం సినిమా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా విడుదల అయ్యింది. జమ్మికుంట పట్టణంలోని మురళి థియేటర్ లో సినిమా విడుదల అవుతున్న సందర్భంగా డైరెక్టర్ రమేష్ కుటుంబ సభ్యులు బంధువులు మురళి థియేటర్ వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడి బంధువులు మాట్లాడుతూ చిన్నతనం నుంచి రమేష్ కు సినిమా రంగం అంటే ఆసక్తి ఎక్కువగా ఉండేదని, ఆ ఆసక్తితోనే పదవ తరగతి పూర్తయిన తర్వాత, ఉన్నత విద్య కోసం హైదరాబాద్ కు వెళ్లి అక్కడే స్థిరపడినట్లు చెప్పారు. రమేష్ కుచిన్నతనం నుంచి కవితలు, కథలు రాయడం అంటే చాలా ఇష్టం అన్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసిన తర్వాత సినిమా రంగం వైపు దృష్టి మళ్లించి పలు చిత్రాలకు రచయితగా పనిచేసినట్లు గుర్తు చేశారు. మాటల రచయితగా మీ శ్రేయోభిలాషి చిత్రానికి నంది అవార్డు వచ్చిన విషయాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. గ్రామీణ నేపథ్యంలో తీసిన లగ్గం మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడి కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి పట్టని కెసిఆర్ కెసిఆర్




**–గజ్వేల్ అభివృద్ధి పేరుతో జరిగిన విధ్వంసం రాష్ట్ర ప్రజలకు వివరిస్తాం–**

**– రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి ఆగ్రహం–**

**గజ్వేల్ అక్టోబర్ 25, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

దళితులు, దళిత విద్యార్థుల సంక్షేమం పట్టని కేసీఆర్ పదేళ్ళ ఫా%శీ%హౌజ్ కే పరిమితం కాగా, అభివృద్ధి పేరిట గజ్వేల్ లో విధ్వంసం సృష్టించినట్లు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ఆగ్రహ%శీ% వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ శివారులోని జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డితో కలిసి తనిఖీ చేయడంతో పాటు ఇక్కడ నెలకొన్న సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులను చూసి కంటతడి పెట్టారు. ఎన్నో ఆశలతో దళిత విద్యార్థులు ఇక్కడి అద్భుత కోర్సులు అభ్యసించేందుకు కళాశాలలో చేరగా, స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ నిర్లక్ష్యంతో ఇక్కడ పరిస్థితి దారుణంగా, అధ్వాన్నంగా తయారై విష సర్పాల మధ్య చిమ్మని చీకట్లో మగ్గుతు%శీ%డడం దురదృష్టకరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మినహా ఏ పేద కుటుంబం ఆర్థికంగా బలపడలేదని, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసిఆర్ కు అప్పగిస్తే రూ 6 లక్షల కోట్ల అప్పులతో, ప్రజలు ఆయన అరాచకాలు భరించలేక తిరిగి కాంగ్రెస్ కు పట్టం కట్టినట్లు తెలిపారు. పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే డంపింగ్ యార్డ్ లో వేసిన కెసిఆర్, దళిత సంఘాలను రెచ్చగొట్టి లిబర్టీ చౌరస్తాలో అంబేద్కర్ చుట్టూ ఉన్న గోడను కూలగొట్టించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దళిత వ్యతిరేకిగా కేసీఆర్ అంబేద్కర్ విగ్రహ సుందరీకరణను జీర్ణించుకోలేకపోయినట్లు చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలు సృష్టించడమే లక్ష్యంగా కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు కుట్రలు పన్నుతుండగా, ప్రజలు వారి కుట్రపూరిత చర్యలు ఎండగట్టాలని పిలుపు నిచ్చారు. గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను అభివృద్ధికి కట్టుబడి ఉండగా, 30 రోజుల్లోనే రూపురేఖలు మార్చి ఇక్కడి దళిత విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య, నైపుణ్య శిక్షణా తరగతులు, మెరుగైన వసతులు, పోషక విలువలతో కూడిన భోజనం, క్రీడల అభివృద్ధి, తాగునీటి వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. మూడేళ్లుగా ఇక్కడి విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వలేని దుస్థితిలో కేసీఆర్ ఉండగా, త్వరలోనే బకాయిలు మంజూరి చేయించనున్నట్లు హామీ ఇచ్చారు. దళిత విద్యార్థులను పరాయి పిల్లలుగా చూడడం భావ్యం కాదని, గజ్వేల్ దుస్థితిని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కెసిఆర్ కు కనువిప్పు కలిగేలా వివరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ సిడిఎఫ్ నిధులతో దళితులు, దళిత విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేసి పాప ప్రాయశ్చిత్తం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యర్థ పదార్థాలను వదిలితే ఫార్మా కంపెనీలను తగలబెడతా



**–జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.**

**–కాలుష్యంతో రైతుల పంటలు నాశనం చేస్తే సహించనని హెచ్చరిక.**

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ప్రతిరోజు ఏదో ఒక ఘటనపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్న మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో కాలుష్యకారకమైన ఫార్మా పరిశ్రమలు వ్యర్థ పదార్థాలను వదిలితే అక్కడికే వచ్చి ఫార్మా కంపెనీలను తగలబెడతానని హెచ్చరించారు రైతుల పంటలు నష్టపోతున్నాయని కాలుష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రైతుల భూముల్లో కోట్ల రూపాయలతో వ్యాపారాలు చేసుకుంటూ అదే రైతుల పంటలు ఆరోగ్యాలు నాశనం చేయాలని చూస్తే సహించనన్నారు మరోసారి వ్యర్థ పదార్థాలను వదిలితే తానే పరిశ్రమల దగ్గరికి వచ్చి తగలబెడతా అంటూ హెచ్చరించిన మాటలు ఇప్పుడు సంచలనంగా మారాయి రైతులకు ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన తన సహించనని అన్నారు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి..

# చీటింగ్ కు కేరాఫ్ చిట్ ఫండ్స్..




**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):**

ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న చిట్ఫండ్ కంపెనీలు. పట్టణంలో విరివిగా వెలసిన చిట్ ఫండ్ కంపెనీలు. చీటింగ్ కేరాఫ్ గా మారుతున్నాయి చిట్ ఫండ్ కంపెనీలు. పిల్లల చదువుల కోసం, వివాహాల కోసం, స్థలాల కోసమో ,ఇల్లు కొనటం కోసమో పేద మధ్యతరగతి కుటుంబాలు రెక్కలు ముక్కలు చేసుకుని పైసా పైసా కూడా పెట్టి చిట్ ఫండ్స్ కంపెనీలలో చిట్టీలు కడితే కంపెనీ నిర్వాహకులు నిండా ముంచుతున్నారు. రూపాయి రూపాయి కూడబెట్టుకున్న సొమ్మును డిపాజిటర్లకు ఇవ్వకుండా చిట్ ఫండ్ కంపెనీలు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయి. చిట్ ఫండ్ కంపెనీలలో పనిచేస్తున్న ఏజెంట్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలకు ఎరవేస్తూ చిట్టీలు కట్టించుకుంటున్నారు. చిట్టిలు వేయించుకునే సమయంలో డిపాజిటర్లకు ఎప్పుడు కావాలంటే అప్పుడు చిట్టిని ఇస్తామని, మేమే శురిటీలను చూస్తామని కమిషన్ల కోసం మాయ మాటలు చెప్పి మబ్బేపెట్టి చిట్టీలు వేయించుకుంటున్నారు. డిపాజిటర్లకు డబ్బులు అవసరం వచ్చిన సమయంలో చిట్టినీ ఎత్తుకోగా చిట్టి ఎత్తుకున్న డబ్బులు చెల్లించడానికి చిట్ ఫండ్ కంపెనీలు ముప్పు తిప్పలు పెడుతున్నాయి. శురిటీలు సరిగా లేవని మళ్లీ శూరిటీలు ఇవ్వాలని నానా కారణాలతో డబ్బులు చెల్లించకుండా డిపాజిటర్లను ముప్పు తిప్పలు పెడుతుంతూ మూడు చర్ల నీళ్లు తాగిస్తున్నారు. ఆ సమయంలో ఏజెంట్లు ముఖం చాటేస్తున్నారు. చిట్ ఫండ్ కంపెనీలు అడిగిన ప్రకారం డిపాజిటర్లు అన్ని సమర్పించినా డబ్బులు చెల్లించడానికి కార్యాలయాల చుట్టూ నెలలు నెలలు తిప్పించుకుంటున్నారు. అవమానాలతో ఆత్మహత్యలకు ఓడీగడుతున్నారు. డిపాజిటర్ల డబ్బులు చిట్ ఫండ్ కంపెనీలు సొంతానికి వాడుకుంటూ లగ్జరీ కార్లు, కార్పొరేట్ స్థాయి భవనాలను నిర్మించుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారు. డిపాజిటర్ల డబ్బులతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. చిట్ ఫండ్ కంపెనీలో యజమానులంతా పొలిటికల్ పవర్ ఉన్నోల్లె కావడంతో బాధితుల నుండి పోలీసులు కేవలం ఫిర్యాదులు తీసుకోవడానికి పరిమితం అవుతున్నారు. మహా అయితే కౌన్సిలింగ్ చేయడం కేసులతో మామ అనిపిస్తున్నారు. దీనితో బాధితులు ఏం చేయాలో తెలియక కుమిలి కృంగి పోతున్నారు. అధికారులు చిట్ ఫండ్ సంస్థలపైన దాడులు నిర్వహించి మోసాలకు పాల్పడుతున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకొని నిరుపేద ప్రజలకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



# కౌన్సిలర్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్..



**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ 29 వ వార్డు కౌన్సిలర్ రావికంటి రాజు తల్లి ఇటీవల మృత్తి చెందగా విషయం తెలిసిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ శుక్రవారం కౌన్సిలర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయున తోపాటు పలువురు కౌన్సిలర్లు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దోబి ఘాట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి రాజు)** కూకట్పల్లి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కలిసి కెపిహెచ్బి డివిజన్ 7వ ఫేస్ లోని దోబీ ఘాట్ ను పరిశీలించారు... ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కెపిహెచ్బి డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని.. అన్ని ప్రాంతాల్లోని దోబిగాట్లను అభివృద్ధి పరచామని పార్కులు, ఫ్లై ఓవర్లు, ఇండోర్ స్టేడియంలు వంటి మౌలిక సదుపాయాలు ప్రజలకు అందించామని అన్నారు.. అలాగే పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేయడానికి తామెంతో కృషి చేస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, డి ఈ. శ్రీదేవి, ఏఈ .సాయి ప్రసాద్, ధోబి ఘాట్ నిర్వాహకులు,నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు..

# పోలీసు అధికారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి




**హసన్ పర్తిఅక్టోబర్ 25(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** మైనర్ బాలిక పై హత్యాయత్నం కు పాల్పడిన పోలీసు అధికారి రవికుమార్ పై పాస్ట్ ట్రాక్ కోర్టులు విధించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని. నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ ఆండ్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజేషన్ జాతీయ చైర్మన్ ఎండీ మొహినుద్దీన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సంపేట సుధాకర్ ఖండించారు. జాతీయ చైర్మన్ ఎండీ మొహినుద్దీన్ మాట్లాడుతూ. గతంలో మామునూరు పోలీస్ స్టేషన్లో సీఐ గా పనిచేసిన పోలీస్ అధికారి రవికుమార్ ప్రస్తుతం నార్త్ జోన్ ఐజి అటాచ్డ్ గా ఉన్నారు. అపార్ట్ మెంట్ లో నివాసం ఉంటున్న పోలీసు అధికారి అదే అపార్ట్ మెంట్ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలికపై అత్యాచార యత్నం. మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పోలీస్ అధికారి చెర నుంచి బాలిక తప్పించుకుని జరిగిన విషయంను తల్లిదండ్రులకు చెప్పడంతో బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో సీఐపై కేసు నెంబర్ 264/2024. ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని మహిళలకు రక్షణ కల్పించ వలసిన పోలీసు అధికారి ఆవిధంగా ప్రవర్తించడం చాలా బాధాకరమని అలాంటి అధికారులను ఉద్యోగం నుండి పూర్తిగా తొలగించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి విలసాగరం. త్రివిక్రమ్. రాష్ట్ర అధ్యక్షులు సంపేట సుధాకర్ రాష్ట్ర మహిళా కార్యదర్శి చిట్టి పెల్లి దేవిక రాష్ట్ర ఉపాదక్షులు గాన్నారం భాస్కర్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు విన్నకోట గోవర్ధన్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆనంద్ జ్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఎన్ సి సి యూనిట్ అనుమతి

**హసన్ పర్తిఅక్టోబర్ 25(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 2024-25 విద్యా సంవత్సరం గాను ఎన్ సి సి బాలికల యూనిట్ అనుమతించబడినదని శుక్రవారం రోజుకళాశాల ప్రిన్సిపాల్ బి సునీత తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు ఎన్ సి సి బాలికల యూనిట్ అనుమతించడం హర్షించదగ్గ విషయమని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థినిలుభవిష్యత్తులో చదువుకోబోయే విద్యార్థునులకు ఉపయోగకరమని ,ఎన్ సి సి సర్టిఫికెట్ తో విద్యార్థినులకు ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉపయోగపడుతుందని అన్నారు. కళాశాలకుఎన్ సి సి యూనిట్ రావడం గర్వకారణం అని ఎన్ సి సి యూనిట్ ఏఎన్ఓ ఆర్ సుమలత ,అధ్యాపక, అధ్యాపకేతర బృందం సంతోషం గా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల అభివృద్ధి కమిటీ కోశాధికారి చకిలం రాజేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ బి సునీత,ఎన్ సి సి ఎ న్ ఓ ఆర్ .సుమలత, అధ్యాపక అధ్యాపకేతర, విద్యార్థులకు ఎన్ సి సి అనుమతి వచ్చినందుకు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం కు ఆత్మీయ సన్మానం



**జమ్మికుంట, అక్టోబర్ 25( మన వార్త ప్రతినిధి):** సెప్టెంబర్ 5 న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై కలెక్టర్ మరియు డిఇ ఓ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహించిన జమ్మికుంట మండల కొరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడైన గుడిమిల్ల బలరాం మరల అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా,శారద ఎడ్యుకేషన్ సొసైటీ మరియు స్కై లైఫ్ ఫౌండేషన్ వారి టీచర్ ఎక్సలెన్స్ అవార్డు కు ఎంపికై హైదరాబాద్ లోనీ బిర్లా మందిర్ ఆడిటోరియంలో గుడిమిల్ల బలరాం అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా జమ్మికుంట మరియు ఇల్లందకుంట మండలాలకు గౌరవం తీసుకువచ్చిన భావనతో జమ్మికుంట మరియు ఇల్లంతకుంట మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం గుడిమిల్ల బలరాం ను ఆత్మీయంగా సన్మానించి అభినందించారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంతం రాజిరెడ్డి,దెబ్బేట రవీందర్ ,ఏబూసి శ్రీనివాస్, పురుషోత్తం మూర్తి,ఎం.డి రజాక్ పాషా,యం.నాగరాజు, డి .నాగరాజు,జి.కుమారస్వామి,సంద శ్రీదర్, జె. వీరస్వామి మరియు,యం ఆర్ సి బృందం పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు....

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**హన్మకొండఅక్టోబర్ 25(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** పోలీస్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు తెలిపారు. నెలవారీ నేర సమీక్షా భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీ, ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్న ఈ సమావేశం ముందుగా పోలీస్ కమిషనర్ పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితిగతులపై పోలీస్ కమిషనర్ సంబంధించిన పోలీస్ స్టేషన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, సోషల్ మీడియా లోప్రచారం అయ్యే కథనలపై అధికారులు దృష్టి సారించాలని, అలాగే వదంతులు వ్యాప్తి చేసే వ్యక్తులు, సంస్థలపై కన్నేసి ఉంచాలని సిపి అధికారులకు సూచించడంతో పాటు శాంతి భద్రత అంశం పై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులతో పాటు, సిపి కార్యాలయం ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, యాంటీ డ్రగ్స్ విభాగానికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్ అదనపు డీసీపీ రవి తో పాటు ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాంలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 25 (మనవార్త ప్రతినిధి)**
హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫామ్ అందించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది, ఒక్కొక్క చిన్నారికి రెండు జతల యూనిఫామ్ ఇవ్వాలని ప్రణాళిక సిద్ధం చేసింది,ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్య సించే విద్యార్థులకు యూనిఫాం అందిస్తున్న రాష్ట్ర సర్కార్ తాజాగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు సైతం ఇవ్వాలని నిర్ణయించింది. త్వరలోనే యూనిఫాం పంపిణీకి అధికారులు సిద్ధం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 823 అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న 7,482 మంది చిన్నారులను అధికారులు గుర్తించారు. వీరిలో 3,778 మంది బాలురు, 3,855 మంది బాలికలు ఉన్నారు. మలి విడతలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులందరికీ ప్రభుత్వం యూనిఫాం అందజేయనుంది. త్వరలోనే యూనిఫాం దుస్తుల్లో చిన్నారులు సందడి చేయనున్నారు. యూనిఫాంలోనే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు కూడా కనిపించనున్నారు. ఇందుకు అవసరమైన వస్త్రాన్ని ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపించింది. దస్త్రాన్ని మహిళా సంఘాల సభ్యులు కుడుతున్నారు. మరికొద్ది రోజులోనే సీఎం రేవంత్ రెడ్డి. మంత్రుల నేతృత్వంలో లాంఛనంగా యూనిఫాం పంపిణీ ప్రక్రియ ప్రారంభంకానుంది.

# 26 నుంచి సోమశిల-శ్రీశైలం లాంచీ ప్రయాణం

**-ప్రయాణానికి పెద్దలకు రూ. 3000...**
**-చిన్నారులకు రూ. 2,400....**



సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణ సేవలు ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీ లాంచీలో ప్రయాణానికి చిన్నపిల్లలకు, పెద్దలకు వేర్వేరుగా టికెట్ల ధరలను నిర్ణయించారు. %బాఅవఋఎ% ప్రయాణానికి పెద్దలకు ?2,000,చిన్నపిల్లలకు ?1,600, వెళ్లి రావడానికి (అప్ అండ్ డౌన్) ప్రయాణానికి పెద్దలకు ?3,000, చిన్నపిల్లలకు ?2,400గా టికెట్ ధరలు నిర్ణయించారు. ప్రయాణికులకు భోజన వసతులు కల్పించనున్నారు. ఈ నెల 26 నుంచి ఆన్ లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు...లాంచీ ప్రయాణ వివరాలు, టికెట్ల బుకింగ్ కు సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు మొబైల్ నంబర్ 7731854994 కు సంప్రదించవచ్చు.

# దుండిగల్ లో జర్నలిస్టును బెదిరించిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై కేసు నమోదు



**దుండిగల్ అక్టోబర్ 25 (మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ స్థలంలో కల్లు కాంపౌండ్ ఏర్పాటు పై వార్తలు రాస్తే జర్నలిస్టును బెదిరించిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్లో మున్సిపాలిటీ స్థలంలో వ్యాపారస్తులు కల్లు కాంపౌండ్ నిర్వహిస్తున్నారు అంటూ ఈనెల 22వ తేదీన మన తెలంగాణలో దుండిగల్ మున్సిపాలిటీ లో ఘరానా దోపిడీ అనే శీర్షిక ప్రచురితమైంది. జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డిని కలిసి జర్నలిస్టులపై బెదిరింపులను అరికట్టాలని, బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సోదరులు డిసిపి కోటిరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన డిసిపి కోటిరెడ్డి జర్నలిస్టును బెదిరించిన ఆడియోని విని వెంటనే స్పందించారు. బెదిరింపులకు పాల్పడిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మేడ్చల్ డివిజన్ ఏసిపి, దుండిగల్ సీఐ సతీష్ లను ఆదేశించారు. బాధిత జర్నలిస్ట్ కే రాజు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన దుండిగల్ పోలీసులు బెదిరింపులకు పాల్పడిన కల్లు కాంపౌండ్ నిర్వాహకులు ఎల్ బిక్షపతి గౌడ్, ఎల్ నర్సింగరావు గౌడ్ లపై క్రైమ్ నెంబర్ 879/2024 పై బి.ఎన్.ఎస్ ఆక్ట్ ప్రకారం సెక్షన్ 351 (2) 352 ల కింద కేసు నమోదు చేసినట్లు దుండిగల్ సీఐ సతీష్ తెలిపారు. సమాజంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని చట్టం తన పని తన చేసుకుపోతుందని సిఐ వెల్లడించారు.

# ఘట్ కేసర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబి అధికారుల సోదాలు

**- ఏసీబీకి చిక్కిన ఘట్కేసర్ మున్సిపల్ ఏఈ రాజశేఖర్,వర్క్ఇన్స్పెక్టర్ షమీ.**



**తెలంగాణస్టేట్ఇన్చార్జి,భాస్కర్ చారి,అక్టోబర్25.**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు. వివరాల్లోకి వెళితే గుత్తేదారు వద్ద నుంచి 80వేలు లంచం తీసుకున్న ఏఈ రాజశేఖర్,వర్క్ ఇన్స్పెక్టర్ షమీ. 50వేల రూపాయలు లంచం బాధితుడు రాజశేఖర్ కు ఇస్తుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు. వర్క్ ఇన్స్పెక్టర్ షమీకి 30వేలు గూగుల్ పే ద్వారా ఇచ్చిన బాధితుడు. బోడుప్పల్ లోని ఏఈ ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. బోడుప్పల్ నుండి ఘట్ కేసర్ మున్సిపాలిటికి తీసుకొచ్చి సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు. ఈ సందర్భంగా డీసిపి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ శివకుమార్ అనే వ్యక్తి ఎదులాబాద్ గణేష్ నిమజ్జనం టెండర్ పట్టడం జరిగింది. టెండర్ డబ్బులు పది లక్షలు రిలీజ్ విషయంలో 80000 వేలు డబ్బులు డిమాండ్ చేయడంతో వర్క్ ఇన్స్పెక్టర్ షమీకి 30000 ఫోన్ పే ద్వారా ఇవ్వడం జరిగింది. మరో 50 వేలు ఏఈ రాజశేఖర్ కి50,000 అతని ఇంటి దగ్గర ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని తెలిపారు.

# అధ్వాన్నంగా మారిన పూసల గోదాం టు పెద్దమ్మగుడి కాలనీ రోడ్డు



**తెలంగాణస్టేట్ఇన్చార్జి భాస్కర్ చారి,అక్టోబర్25,(మనవార్త)**
ఈ రోడ్డును చూస్తే ఏదో మారుమూల గ్రామానికి వెళుతున్నట్టు అనిపిస్తుంది అంటూ ప్రజాప్రతినిధుల మీద అధికారుల మీద మండిపడుతున్న కాలనీ వాసులు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రెండవ డివిజన్ చెంగిచెర్లలోని పూసల గోదాం నుంచి పెద్దమ్మగుడి కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, ఓట్ల సమయానికి కు మాత్రమే కనపడే ప్రజా ప్రతినిధులపై, మున్సిపల్ అధికారులపై మండిపడుతున్న కాలనీవాసులు. మారుమూల గ్రామాలలో కూడా ఇలాంటి రోడ్లు ఉండవని మరి మాకెందుకు ఈ పరిస్థితి అని, మేము టాక్సీలు కడతలేమా లేదంటే ఓట్ల టైంలో ఓట్లు వేస్తే లేమా మాకు రోడ్డు ఎందుకు వేస్తేలేరని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేయర్, కార్పొరేటర్, కమిషనర్ ఇండ్ల ముందు రోడ్లు ఇలానే ఉన్నాయా..? ఈ గుంతల రోడ్డులో కింద పడుతూ లేస్తూ నరకయాతన అనుభవిస్తున్నామంటున్నారు. ఇప్పటికైనా మేయర్,స్థానిక కార్పొరేటర్,మున్సిపల్ కమిషనర్ మా కాలనీని సందర్శించి మా రోడ్డు పరిస్థితి చూసి మాకు కొత్త రోడ్డు వేయాలని కోరుతున్న కాలనీవాసులు.